గౌ॥.................................................................................................. గారికి

...................................................................................................

...................................................................................................

ఆర్యా!

**విషయం :** **విద్యాహక్కు చట్టం 2009 మరియు ప్రాథమిక హక్కు సెక్షన్ 21(ఎ) ప్రకారం ప్రభుత్వ పాఠశాలల్లో చదివేటటువంటి మరియు పాఠశాలకు రాలేనటువంటి ప్రత్యేక అవసరాలు గల పిల్లలు (చెవిటి, మూగ, మానసిన వైకల్యం, దృష్టిలోపం) కోసం ప్రత్యేక విద్యలో ఉపాధ్యాయ శిక్షణ పొందిన వారిని ప్రత్యేక డి.ఎస్.సి. ద్వారా ఉపాధ్యాయ నియామకాలు చేపట్టాలనే విషయం గురించి...**

– – –

విద్యా హక్కు చట్టం – 2009 మరియు ప్రాథమిక హక్కు 21(ఏ) ప్రకారం అందరికీ విద్యా, అందరితో విద్యను ప్రభుత్వం ప్రత్యేక అవసరాలు గల పిల్లలకి (చెవిటి, మూగ, అంధులు, మానసిక వైకల్యం) అందించవలసి ఉంది. కానీ రాజీవ్ విద్యామిషన్ (ఎస్ఎస్ఏ) వారి ఆధ్వర్యంలో ప్రతి మండలానికి ఇద్దరు ఐ.ఇ.ఆర్.టి. ల చొప్పున బడిబయట ఉన్నటువంటి ప్రత్యేక అవసరాలు గల పిల్లలకి 'ఇంటి వద్దనే విద్యను' నెలకు నాలుగుసార్లు మాత్రమే అందిస్తుంది. అది కూడా సంవత్సరంలో పది నెలలు మాత్రమే. దీనివల్ల వికలాంగ బాలబాలికలు సరైన విద్యాభివృద్ధిని పొందలేకపోతున్నారు.

మన రాష్ట్రంలో 2013 వ సం॥ ప్రారంభంలో రాజీవ్ విద్యా మిషన్ ఆధ్వర్యంలో అంగన్‌వాడీలు మరియు ఐఇఆర్‌టి లు కలిసి సర్వే చేసి రాష్ట్ర వ్యాప్తంగా 2,56,661 మంది ప్రత్యేక అవసరాలు గల పిల్లలను గుర్తించటం జరిగింది. ఇందులో బడిబయట ఉన్న వికలాంగ బాలబాలికలు 1,01,363. 10 మంది సాధారణ పిల్లలు ఉండే చోట ఒక రెగ్యులర్ ఎస్.జి.టి పోస్టు భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని కోరే ఆర్.వి.ఎం వారు 2,56,661 ప్రత్యేక అవసరాలు గల పిల్లలకి కూడా ప్రత్యేక విద్యలో ఉపాధ్యాయ శిక్షణ పొందిన వారిని డిఎస్సి ద్వారా రెగ్యులర్ ఉపాధ్యాయ ఉద్యోగాలు భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని కోరాలి. అప్పుడే ఆ వికలాంగ బాలబాలికలకు సరైన న్యాయపరమైన విద్య అందుతుంది.

బడిబయట ఉన్నటువంటి 1,01,363 మంది ప్రత్యేక అవసరాలు గల పిల్లల విద్యాభివృద్ధికి ఎస్.ఎస్.ఏ. ద్వారా ఐఇఆర్‌టి లు కాంట్రాక్టు పద్ధతిలో సంవత్సరానికి పది నెలల చొప్పున ప్రతి మండలానికి ఇద్దరు పనిచేస్తున్నారు. మండలంలో బడిబయట, ప్రత్యేక అవసరాలు గల పిల్లలు ఎంతమంది ఉన్నా, కేవలం 18 మందిని ఎంపిక చేసుకొని వారికి మాత్రమే నెలకు నాలుగుసార్లు ఇంటి వద్దనే విద్యను అందిస్తున్నారు. అలా ఆర్.వి.ఎం. లో దాదాపు 1600 ఐఇఆర్‌టి లు, 30వేల మంది బడి బయట ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు ఇంటివద్దనే విద్యను అందిస్తున్నారు. మిగతా 70వేల సిడబ్ల్యుఎస్ఎన్ పిల్లల విద్యను పొందలేకపోతున్నారు. అయినా ఇంతకష్టపడి ఐఇఆర్‌టి లు ఇంటివద్దనే విద్యను ద్వారా సిడబ్ల్యుఎస్ఎన్ నార్మల్ స్కూల్స్‌కి మెయిన్ స్ట్రీమ్ చేస్తే అక్కడ ప్రత్యేక విద్యలోఉపాధ్యాయ శిక్షణ పొందిన ఉపాధ్యాయుడు లేకపోవడం వల్ల అక్కడ సాధారణ ఉపాధ్యాయులు చెప్పే బోధన విధానం, బోధనా పద్ధతులు ప్రత్యేక అవసరాలు గల పిల్లలకి అర్ధం కాకపోవటం వల్ల మధ్యలోనే డ్రాప్ అవుట్ అవుతున్నారు. మళ్ళీ బడిబయట పిల్లలుగానే ఉండిపోతున్నారు.

గత 14 సం॥లుగా డి.పి.ఇ.పి., ఎస్.ఎస్.ఏ, ఆర్.వి.ఎం. లలో ఇంతటి సేవ చేస్తున్న ఐఇఆర్‌టి లకు ప్రభుత్వ ఉద్యోగ వయస్సు దాటిపోతుంది. అయినా ఇంతవరకు ఉద్యోగ భద్రత లేక వారు చేస్తున్న సేవకు కనీస వేతనాలు లేక చాలా మానసిక

*(Cont...2)*

ఆందోళనకు గురవుతున్నారు. ఇంటి వద్ద విద్య నుండి నార్మల్ స్కూల్‌కి మెయిన్ స్ట్రీమ్ చేయబడిన పిల్లలు సరైన విద్యను పొందాలంటే రెగ్యులర్ ప్రాతిపదికన ప్రతి పాఠశాలలో ప్రత్యేక అవసరాలు గల పిల్లల సంఖ్యకు అనుగుణంగా ప్రత్యేక విద్యలో శిక్షణ పొందిన ఉపాధ్యాయులను నియమించవలసిన అవసరం ఉంది.

విద్యాహక్కు చట్టం 2009 ప్రకారం ఢిల్లీ రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలలో చదువుచున్నటువంటి ప్రత్యేక అవసరాలు గల పిల్లల సంఖ్యకు తగిన విధంగా ప్రతి పాఠశాలలో ప్రత్యేక విద్యలో శిక్షణ పొందిన ఉపాధ్యాయులను రెగ్యులర్ ప్రాతిపదికన నియమించటం జరిగింది.

అదేవిధంగా ఈ మధ్య కాలంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో 9, 10 తరగతులు చదివేటటువంటి ప్రత్యేక అవసరాలు గల పిల్లల కోసం జి.ఓ.నెం. 341 ద్వారా 7,379 మంది పిల్లలకి 1476 ప్రత్యేక విద్యా ఉపాధ్యాయ పోస్టులను మంజూరు చేసింది. అదే విధంగా దీనిని అనుసరించి ప్రాథమిక స్థాయిలో విద్యనభ్యసిస్తున్న ప్రత్యేక అవసరాలు గల పిల్లల కోసం కూడా వారి సంఖ్యకు అనుగుణంగా ప్రత్యేక విద్యలో శిక్షణ పొందిన ఉపాధ్యాయులను డిఎస్సీ ద్వారా రెగ్యులర్ ప్రాతిపదిక భర్తీ చేయాలని కోరుచున్నాము. సెకండరీ స్థాయికి ప్రత్యేక అవసరాలు గల పిల్లలు వెళ్ళాలంటే ప్రాథమిక స్థాయిలో ప్రత్యేక విద్యా ఉపాధ్యాయుల అవసరం ఎంతైనా ఉంది.

విద్యాహక్కు చట్టం 2009 మరియు ఎస్ఎస్ఎ (ఆర్.వి.ఎం) వారు "అందరికి విద్యా – అందరితో విద్యా", "అందరు చదవాలి – అందరు ఎదగాలి" అని సూచిస్తుంది. దీనిని దృష్టిలో పెట్టుకొని ఐఇఆర్‌టి లు మానవతా దృక్పథంతో, తక్కువ వేతనాలకైన, తక్కువ పని దినాలు అయినా, నోవర్క్ – నో పే అయినా, ఎన్నో కష్టాలను భరిస్తూ, రవాణా సౌకర్యం లేనటువంటి ప్రతి గ్రామానికి కాలినడకన వెళ్ళి ప్రత్యేక అవసరాలు గల పిల్లల్ని తమ పిల్లలుగా భావించి, నిస్వార్థంతో కూడిన సేవను గత 14 సం॥లుగా అందిస్తున్నారు. ఇంకా ప్రత్యేక అవసరాలు గల పిల్లలకి విద్యాహక్కు చట్టం ప్రకారం న్యాయం జరగాలన్నా, 'సమ్మిళిత విద్య' అర్థం నెరవేరాలన్నా, "అందరికి విద్య – అందరితో విద్య" అనే ప్రభుత్వ నినాదం నిజం కావాలన్నా ప్రత్యేక అవసరాలు గల పిల్లల సంఖ్యకు అనుగుణంగా ప్రతి ప్రభుత్వ పాఠశాలలో ప్రత్యేక విద్యలో శిక్షణ పొందిన ఉపాధ్యాయులను రెగ్యులర్ ప్రాతిపదికన నియమించాలి. అప్పుడే ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు నిజమైన విద్యను అందించిన వారమవుతాము. అదే వారి జీవితంలో వెలుగు నింపుతుంది.

## : డిమాండ్స్ :

1. జి.ఓ.నెం. 341 ప్రకారం ప్రభుత్వ పాఠశాలలో 9, 10 తరగతులు చదివేటటువంటి ప్రత్యేక అవసరాలు గల పిల్లల కోసం ఏ విధంగా అయితే 1476 రెగ్యులర్ ప్రత్యేక విద్య ఉపాధ్యాయ పోస్టులు మంజూరు చేశారో, అదేవిధంగా ప్రాథమిక స్థాయిలోని ప్రత్యేక అవసరాలు గల పిల్లలకి ప్రత్యేక విద్యా ఉపాధ్యాయులను నియమించాలి.
2. విద్యా హక్కు చట్టం 2009 మరియు ప్రాథమిక హక్కు సెక్షన్ 21 (ఎ) ప్రకారం ప్రత్యేక అవసరాలు గల పిల్లల కోసం ప్రత్యేక విద్యాలో శిక్షణ పొందిన ఉపాధ్యాయులను డి.ఎస్సీ ద్వారా నియామకాలు చేపట్టాలని.
3. ఢిల్లీ ప్రభుత్వం నియమించిన విధంగా ప్రాథమిక స్థాయిలో 1:8, ఉన్నత స్థాయిలో 1:5 చొప్పున ప్రతి ప్రభుత్వ పాఠశాలల్లో ప్రత్యేక విద్యా ఉపాధ్యాయులను నియమించాలని.
4. రాబోయే డి.ఎస్సీలో ప్రత్యేక విద్య ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేస్తూ గత 14 సం॥లుగా రాజీవ్ విద్యా విషన్‌లో పనిచేస్తున్న ప్రత్యేక ఉపాధ్యాయులకు వయస్సులో సడలింపు మరియు గ్రేస్ మార్కులు ఇవ్వాలని కోరుతున్నాము.

**కృతజ్ఞతలతో...**

| | | |
|---|---|---|
| **(మహ్మద్ అబ్బాస్)**<br>గౌరవాధ్యక్షులు | **(ఎన్. రామకృష్ణ)**<br>అధ్యక్షులు | **(జి. బాబు)**<br>ప్రధాన కార్యదర్శి |